జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 4 జూన్ 2025
పేజీలు : 10



# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి


జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



# రాజగోపాల్ రెడ్డిని మంత్రి పదవి వరించేనా?



మంత్రి పదవి కోసం ఎదురుచూస్తున్న రాజగోపాల్ రెడ్డి



మునుగోడుకు మంత్రి పదవి కలగా మిగులుతుందా..!

అదిగో ఇదిగో అంటూ ఊరిస్తున్న అధిష్టానం

నాలుగున్నర దశాబ్దాల క్రితం పాల్వాయి గోవర్ధన్ రెడ్డిని వరించిన మంత్రి పదవి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలోనైనా మంత్రి పదవి వరిస్తుందా అని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఎదురుచూస్తున్నారు. నాలుగున్నర దశాబ్దాల క్రితం అప్పటి మునుగోడు ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర చిన్న నీటిపారుదల శాఖ సహాయ మంత్రిగా కొన్ని నెలల పాటు అవకాశం లభించింది.

4

## గేదెను ఢీకొన్న ద్విచక్ర వాహనం : యువకుడు మృతి



గరిడేపల్లి,జూన్ 3(ప్రజా జ్యోతి) : గేదెను ఢీకొని ద్విచక్ర వాహనంపై యువకుడు మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి గరిడేపల్లి మండలం కోదండరామపురం గ్రామానికి చెందిన మచ్చ సందీప్ (31) అనే వ్యక్తి హుజూర్నగర్ వైపు నుంచి గరిడేపల్లికి మోటార్ సైకిల్ పై వస్తుండగా రాయినిగూడెం గ్రామ శివారులోని రైస్ మిల్లు సమీపంలో గేదెను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో సందీప్ కి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయం



రానున్న రెండు, మూడేళ్ళలో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఏ .జానయ్య తెలిపారు.

## భవిత కేంద్రాల నిర్మాణ పనుల తనిఖీ

ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవిత కేంద్రాలలో తప్పనిసరిగా ర్యాంపు, రైలింగ్, టాయిలెట్లు,తగు నీరు వంటి కనీస మౌలిక వసతులు ఉండేలా చూడాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

2



# గ్రామస్థాయిలో విత్తన ఉత్పత్తికి నూతన కార్యక్రమం

**చింతలపాలెం, జూన్ 3 (ప్రజా జ్యోతి):** నాణ్యమైన విత్తనాల ఉత్పత్తిని గ్రామస్థాయిలో ప్రోత్సహించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామం నుంచి ముగ్గురు రైతులను (ఇద్దరు వరి, ఒకరు పెసర) ఎంపిక చేసి, ఆ రైతులకు బీపీటీ 5204 రకానికి చెందిన వరి విత్తనాలు (ప్రతి రైతుకు 5 కిలోలు), ఎమ్ జిజి 385 రకానికి చెందిన పెసర విత్తనాలు (2 కిలోలు) సరఫరా చేశారు. ఉచితంగా ఇచ్చే ఈ విత్తనాలపై కేవలం ?50 నామమాత్రపు ఖర్చు మాత్రమే ఉంటుందని. ఈ విత్తనాలను రైతులు స్వయంగా ఉత్పత్తి చేసి, అదే గ్రామంలో ఇతర రైతులకు సరఫరా చేయగలుగుతారని, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. చింతలపాలెం మండలంలోని 10 రెవెన్యూ గ్రామాల్లో 30 మంది రైతులను ఎంపిక చేసి, మండల వ్యవసాయ కార్యాలయంలో వారికి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శశాంక్, వ్యవసాయ శాస్త్రవేత్త స్వాతి, విస్తరణ అధికారులు సంధ్య, దుర్గభవాని తదితరులు పాల్గొన్నారు.



# మల్లేపల్లి భారతీయ జనతా పార్టీకి మాజీ ఎంపీటీసీ రాజీనామా



**మల్లేపల్లి, జూన్ 3, ( ప్రజా జ్యోతి):** మల్లేపల్లి మండల పరిధిలోని మల్లేపల్లి పట్టణానికి చెందినటువంటి మల్లేపల్లి మాజీ ఎంపీటీసీ చిన్నగోని శివ గౌడ్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మాజీ ఎంపీటీసీ శివ గౌడ్ మాట్లాడుతూ గత 23 సం?ల నుండి భారతీయ జనతా పార్టీ కార్య కర్తగా పని చేసినాను. ఆనాటి నుండి ఈనాటి వరకు పార్టీ పరంగా నాకు ఎటువంటి సహాయ సహకారాలు లేక పోవడమే కాకుండా నిరంతరం అవమానాలు గురిచేస్తూ నన్ను మానసిక ఇబ్బందులకు పార్టీ నాయకులు గురి చేయడం జరిగింది. నేను క్రమశిక్షణ కలిగిన ఆర్.ఎస్.ఎస్ నుండి హిందుత్వ వాదిగా నిరంతరం హిందూ ధర్మిక కార్యక్రమంలో పాలు పంచుకుంటూ నావంతుగా పార్టీకి సేవ చేస్తూ నాకు ఆర్థికంగా వున్న లేకున్న నా పరిధిలో పార్టీని కాపాడుకుంటు వున్నాను. భాజపా పార్టీ నాయకుల రాజకీయ వర్గ పోరులో మమ్ములను కలిపి మమ్ములను పార్టీకి దూరం చేసినారు. అయిన వాళ్ళు చేసిన అవమానాలు భరిస్తూ పార్టీకి చెడ్డ పేరు రావద్దని పార్టీ మీద అభిమానంతో అభివృద్ధికి కలిసి పని చేసినాను మల్లె పల్లి మండలంలో చాలా మంది నాయకులు, ప్రజలు బిజెపి పార్టీ ఇక్క డ లేదు అని అవ హేళనగా మాట్లాడిన వారి ముందే బిజెపి జెండాను మొదటిసారిగి ఎగర వేసాక అయిన మీరు గుర్తించేలేదు. బీజేపీ పార్టీకోసం నేను వెళ్ళిన జైలు లెక్క లేనివి ఆకేసులు ఇప్పటికి నా వ్యక్తిగత జీవితానికి ఇబ్బందిగా వున్నవి, అయినా బీజేపీ పార్టీ నాయకులు మల్లేపల్లి లో పార్టీని ఎదగకుండా దేవరకొండ, చింతపల్లి, పిఏ పల్లి, డిండి నాయకులు మా పై పెత్తనం చేసే అలవాటు ఎక్కువ అయినది, కనీసం ఏదైనా కార్యక్రమం వుంటే కూడా మకు సమాచారం ఇవ్వరు అలాంటప్పుడు నేను ఈ పార్టీలో వుండటం సరికాదని ఈ రోజు నుండి బీజేపీ పార్టీ ప్రాథమికత్వానికి రాజీనామా చేస్తున్నానని విలేకరుల సమావేశంలో తెలిపారు.

## బి ఎల్ అర్ సోదరులం...

**సమస్య పరిష్కారంలో అండగా ఉంటాం ...!**



**మిర్యాలగూడ, జూన్ 03,( ప్రజాజ్యోతి ):** సామాజిక సేవే లక్ష్యంగా ప్రస్తుత ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కొన్ని ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ లో సభ్యులుగా చేరిన అనేకమంది నాటినుండి నేటి వరకు సమస్య ఉన్న ప్రతి చోట తీర్చేందుకు తాము ఉన్నామంటూ వెళ్లి పరిష్కార మార్గం చూపుతున్నారు. పట్టణం లోని ఉమ్మడి బాపూజీ నగర్ లో పాత డ్రైనేజీ కాలువ శిథిలావస్థకు చేరుకోవడంతో మురుగు నిండిపోయి డ్రైనేజీ నీరు అంతా రోడ్డు వెంబడి ఇళ్ళ ముందర నిలుస్తుండటంతో సమాచారం అందుకున్న ఉమ్మడి బాపూజీ నగర్ కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్లు, ఫౌండేషన్ సభ్యులు పాతూరి ప్రసాద్, కొమ్మన నాగలక్ష్మి, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ లు మున్సిపల్ జవాన్ నాగరాజు సమస్య తెలిపి సిబ్బందిని పిలిపించి వెంటనే డ్రైనేజి అంత శుభ్రం చేయించారు. కాలనీ ప్రజలు వారిని అభినందించారు. సామాజిక సేవలు బిఎల్ఆర్ బ్రదర్స్ తామెప్పుడూ ముందుంటామని వారు తెలిపారు .

# నాణ్యమైన విత్తనం "రైతన్నకు నేస్తం"

**జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాణ్యమైన విత్తనాల పంపిణీ**

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్**



**భూదాన్ పోచంపల్లి, జూన్ 03 (ప్రజాజ్యోతి)** నాణ్యమైన విత్తనం "రైతన్నకు నేస్తం" అని ప్రతి ఒక్కరూ మంచి విత్తనాలు వేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ కోరారు. తెలంగాణలోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి మండలంలోని భీమనపల్లి రైతు వేదిక నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా "యధాబీజం తథాసస్యం" మరియు "విత్తు కొద్ది పంట" నినాదాలు చేశారు. ఇందులో భాగంగా విత్తన మినీ కిట్లు కేఎన్ఎం 1638 రకాన్ని, పెసర్లు ఎమ్జిజి 385 రకాన్ని మండలంలోని రైతులకు నాణ్యమైన విత్తనం కొరకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ పోచంపల్లి వ్యవసాయ అధికారి శైలజ ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ నీలిమ ఏఈఓలు శ్వేత, ప్రియాంక,స్వప్న, నరేష్,రాజేష్, క్రాంతి, పవిత్రన్ రైతులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తను వేరుచేసి అందించాలి




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 03(ప్రజాజ్యోతి):100 రోజుల** ప్రణాళిక లో భాగంగా 2 వరోజు సూర్యాపేట పట్టణంలోని కోమటి కుంట ఎస్.సి కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొని తడి-పొడి చెత్త ని వేరుచేయు విధానము పై గృహ యజమానులకు ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగు అయిన సౌకర్యాలు కల్పించుటకు గాను 100 రోజుల ప్రణాళిక ను అమలు చేస్తున్నది అని ఇట్టి ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన అంశంల పై ప్రజలకు అవగాహన కల్పించుట జరుగుతుంది అన్నారు. 2 వ రోజు కార్యక్రమంలో భాగంగా విధులలో సంచరించు కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని చిన్న పిల్లలను కుక్కలకు దూరంగా ఉండేలా చూడాలి అన్నారు.పెంపుడు కుక్కలకు టీకా లు వేయించాలి అన్నారు,వార్డు లలో నీటి సరఫరా కు సంబంధించి క్లోరినేషన్ టెస్టు లు చేయడం జరిగింది,వార్డ్ లో నిరుపేద మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘము చేయుటకు ప్రతి పాధించ నయినది.స్ట్రీట్ వెండర్ సంఘలు చేయుటకు సర్వే చేయుట జరిగింది. వార్డు లో వ్యాపారాలు చేయు వాటిని గుర్తించుట జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీ.ఇ. సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్లశ్రీనివాస్,ఏ. ఇ. తిరుమలయ్య, యేనేపల్లి యాదగిరి,టిఎంసి శ్వేత, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్,2 వ వార్డు అధికారి శివాజి, సీవోలు, ఆర్పీలు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల పై కఠిన చర్యలు

**-ఎం వి ఐ ఎల్ వీరస్వామి**




**మిర్యాలగూడ, జూన్ 03,( ప్రజాజ్యోతి ):** ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులు రోడ్ల మీదికొస్తే ఆయా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు చేపడతామన్నారు మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లాల్ కోట వీరస్వామి. రవాణా శాఖ మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు ఈ నెల 12న ప్రారంభం కానున్న దృష్ట్యా మంగళవారం బస్సుల ఫిట్ నెస్ తనిఖీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా శాఖ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో సుమారు 250 స్కూల్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రతిసంవత్సరం బస్సుయంత్రాలు, బాడీ పూర్తిగా నడిపే విధంగా ఉన్నాయా,లేవా అని పరిశీలనలో భాగంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 71 బస్సుల కండిషన్ ను పరిశీలించి లోటుపాట్లుంటే పాఠశాల బస్సు యజమానులకు తెలియ జేసి సరి చేసుకోవాలని చెప్పేమన్నారు. కండిషన్లో ఉన్న బస్సులను మాత్రమే రోడ్డుపై తిరిగేందుకు అనుమతి ఇస్తున్నామన్నా రు. విద్యాసంవత్సరం ఈ నెల 12న ప్రారంభం కానున్న దృష్ట్యా బస్సులు ఉన్న పాఠశాలలు, ఇంజనీరింగ్ కళాశాల యజమానులు ఫిట్ నెస్ ధృవీకరణ తప్పని సరిగా పొందాలని ఆయన కోరారు. ఇంకా 9 రోజుల గడువు ఉందని ఫిట్ నెస్ పొందకుండా రోడ్డుపైకి వచ్చే స్కూలు బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది కృష్ణ తదితరులున్నారు.

## అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలి

**మంథని :** మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,మంథని ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# పర్యావరణ పరిరక్షణ పై అవగాహన ర్యాలీ

**సూర్యాపేట టౌన్, జూన్ 03(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 5న పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్ తెలిపారు.మంగళ వారం గ్రీన్ క్లబ్ ట్రస్ట్ కార్యాలయము లో అవగాహన ర్యాలీ పోస్టర్ ను సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహాదేవ్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ తిరస్కరించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం కొరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కొత్త బస్టాండ్ వరకు ఉదయం 7 గంటలకు ర్యాలీ నిర్వహిస్తున్నందున విద్యార్థులు, పట్టణ ప్రజలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతము చేయాలన్నారు.ఈ



కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్ సభ్యులు తల్లాడ రామచంద్రయ్య, సోమ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు గా భూతరాజు భరత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

**మల్లేపల్లి, జూన్ 3, (ప్రజా జ్యోతి):** కొండమల్లేపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు గా భూతరాజు భరత్ కుమార్ గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల అధ్యక్షుడుగా నియమించినందున మరింత పార్టీ కోసం కష్ట పడి పని చేసి కొండ మల్లేపల్లి మండలం లో



భారతీయ జనతా పార్టీని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించి కొండమల్లేపల్లి గడ్డపై కాషాయ జెండా ఎగురవేసి చూపిస్తాం అని మాట్లాడటం జరిగింది నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అన్న గారికి మాజీ మండల అధ్యక్షులు సాంబ శివ గౌడ్ అన్న గారికి మరియు రాష్ట్ర నాయకులకు,జిల్లా నాయకులకు, మండల నాయకులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపేశారు.

## ఘనంగా యోగా వాక్

**,యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి**




**నల్గొండ జూన్ 3(ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ 11వ యోగ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుష్ డిపార్ట్మెంట్ చిట్యాల హెూమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో యోగావాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి, ఆరోగ్యానికి మించిన ఆనందం ఏది లేదని నినాదాలు చేస్తే యోగ వాకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెూమియోధిస్తాను మెడికల్ ఆఫీసర్ తయ్యబా కౌసర్, సీనియర్ యోగ ఇన్స్ట్రక్టర్ కే భజరంగ్ ప్రసాద్, వైష్ణవి, ఫార్మసిస్ట్ సరిత, ఆశా వర్కర్లు జయమ్మ సైదమ్మ శైలజ గీత రజిత కవిత తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ


**నిడమనూరు,జూన్ 3(ప్రజాజ్యోతి):** ప్రతి రెవిన్యూ గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు నాణ్యమైన విత్తనాలు రెండు కేఎన్ఎం-1638 రకం వరి బ్యాగులు , ఒకటి పెసర ఎంజిజి - 385 బ్యాగులను రైతులకు నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతిసత్యం చేతుల మీదుగా పంపిణీ చేశారు .మంగళవారం పాలెం అగ్రానమీ శాస్త్రవేత్త కే రామకృష్ణ ఆధ్వర్యంలో నిడమనూరు మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను స్వీకరించి అధికారుల సలహాలు సూచనలు పాటించి సాగు చేయాలన్నారు . అదేవిధంగా మంచి సస్యరక్షణ పద్ధతులను అవలంబించి విత్తనాలను పండించి చివరికి ఆ విత్తనాలను ఆ గ్రామ రైతులకు అందించి వారి అభివృద్ధికి పాలెం అగ్రనమీ శాస్త్రవేత్త కే రామకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధన స్థానం నుండి నాణ్యమైన విత్తనాలను అభ్యుదయ రైతులకు ఇచ్చి వారి నుండి విత్తన ఉత్పత్తి



చేయించి ఆ విత్తనాలను ఆ గ్రామ రైతులకు అందించడం ద్వారా రైతులను నాసిరకం ,నకిలీ విత్తనాల బారిన పడకుండా రైతులను కాపాడాలని ప్రభుత్వం , పరిశోధనా శాస్త్రవేత్త లు సమావేశం నిర్వహించారు. రైతులు దీనిని చాలా జాగ్రత్తగా యాజమాన్య పద్ధతులను పాటించి సాగు చేయాలని వివరించాలిని కోరారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మునికృష్ణయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు విజయచంద్ర , క్రాంతి కుమార్,రైతులు, మోసాల శ్రీను,చెరకు శ్రీను,వెనిగండ్ల పిఏసిఎస్ డైరెక్టర్ పోలే రవి, తదితరులు ,పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి స్వచ్ఛందంగా అసైన్డ్ పట్టా భూమి ఇచ్చిన రైతును ఘనంగా సన్మానించిన

**మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్**



**మునుగోడు: జూన్03,( ప్రజా జ్యోతి )న్యూస్.....** మండల కేంద్రంలోని మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించాలనే సంకల్పంతో ముందుకెళ్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఒక్కొక్క అడుగు ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో మేమున్నామంటూ ముందుకొస్తున్న రైతులు సర్వే నెంబర్ 78లో నిర్మించేలా ప్రణాళిక సిద్ధం అవుతున్న తరుణంలో పాఠశాలకు కావలసిన భూమిని రైతులు స్వచ్ఛందంగా తమ అసైన్డ్ పట్టా భూములను ఇవ్వడానికి సిద్ధమంటూ ముందుకు వస్తున్నారు రైతులు ఈ విషయాన్ని తెలుసుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యానికి పిలిపించుకొని సత్కారం చేయడం జరిగింది అసైన్డ్ భూమి చెందిన మేడి ముత్తయ్య తమకున్న మూడు ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఇవ్వడంతో. మేడి ముత్తయ్యను సన్మానించి, ప్రత్యేక అభినందనలు తెలిపారు

## మా భూములు మాకు ఇవ్వాలి

**దేవరకొండ ఆర్డీవో కార్యాలయం ముందు రైతుల ధర్నా**

**నల్గొండ :** దేవరకొండ ఆర్డిఓ ఆఫీస్ ముందు కొండమల్లేపల్లి మండలం జానీగాని తండా, దేవరోనితండా రైతులు ధర్నాకు దిగారు. పెండ్లిపాకల రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన వారికి మా గ్రామాల్లో భూములు ఇవ్వోదంటూ ఆందోళన చేసారు. అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన, దేవరకొండ బస్టాండ్ ఎదురుగా రాస్తారోకో చేసారు. కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన పెండ్లిపాకల, గుడితండ గ్రామస్థులకు మండల పరిధిలోని దేవరకొండ జానీ జానీ తండా గ్రామాలలో రిహబిటేషన్ సెంటర్

## భవిత కేంద్రాల నిర్మాణ పనుల తనిఖీ

ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవిత కేంద్రాలలో తప్పనిసరిగా ర్యాంపు, రెయిలింగ్, టాయిలెట్లు,తగు నీరు వంటి కనీస మౌలిక వసతులు ఉండేలా చూడాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జూన్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** భవిత కేంద్రాల నిర్మాణ పనుల తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న భవిత కేంద్రం నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భవిత కేంద్రాలలో తప్పనిసరిగా ర్యాంపు, రైలింగ్, టాయిలెట్లు,తగు నీరు వంటి కనీస మౌలిక వసతులు ఉండేలా చూడాలని, ఆక్టివిటీ రూమ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, భవిత కేంద్రాలు పూర్తిగా సద్వినియోగం అయ్యేలా నిర్మాణాలు చేపట్టాలని అసిస్టెంట్ ఇంజనీర్ రాజేష్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఇఓ, తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కాలేజ్‌లో ఖాళీలు



**చింతలపాలెం, జూన్ 3 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కాలేజ్ (ఇంగ్లీష్ మీడియం)లో గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఎంపిహెచ్‌డబ్ల్యూ, సీఈసీ గ్రూపుల్లో జూనియర్ లెక్చరర్ గెస్ట్ పోస్టులకు అర్హత ఉన్న మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు విద్యాధికారి ఎన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంఎస్ సి, బీఈడీ అర్హత కలిగి ఉండాలని. అర్హత కలిగిన జూన్ 4 నుండి జూన్ 7 వరకు కాలేజీ స్పెషల్ ఆఫీసర్ కు దరఖాస్తుల సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు స్పెషల్ ఆఫీసర్ టీ. ప్రసన్న సంప్రదించాలని విద్యాధికారి ఎన్ శ్రీనివాస్ సూచించారు.

# రాజగోపాల్ రెడ్డిని మంత్రి పదవి వరించేనా

**మునుగోడుకు మంత్రి పదవి కలగా మిగులుతుందా..!**

**అదిగో ఇదిగో అంటూ ఊరిస్తున్న అధిష్టానం**

**నాలుగున్నర దశాబ్దాల క్రితం పాల్వాయి గోవర్ధన్ రెడ్డిని వరించిన మంత్రి పదవి**

**మంత్రి పదవి కోసం ఎదురుచూస్తున్న రాజగోపాల్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 03, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలోనైనా మంత్రి పదవి వరిస్తుందా అని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఎదురుచూస్తున్నారు. నాలుగున్నర దశాబ్దాల క్రితం అప్పటి మునుగోడు ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర చిన్న నీటిపారుదల శాఖ సహాయ మంత్రిగా కొన్ని నెలల పాటు అవకాశం లభించింది. అప్పటి నుంచి ఇప్పటివరకు సిపిఐ, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు మునుగోడు నుంచి ఎమ్మెల్యేలుగా ఎన్నికవుతూ వచ్చినా ఏనాడు ఏ ఎమ్మెల్యేను మంత్రి పదవి వరించలేదు. అసలు మునుగోడు నియోజకవర్గానికి మంత్రి పదవి రావడం కలగానే మిగిలిపోతుందా అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అధిష్టానం హామీ నిలుస్తుందా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి గత సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అధిష్టానం, పార్లమెంట్ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు మంత్రి పదవి ఇస్తామని ఇచ్చిన హామీలు నిలుస్తాయా లేవా అని కాంగ్రెస్ కార్యకర్తలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత 16 నెలల క్రితం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఏర్పాటు చేసిన మంత్రివర్గంలో ముఖ్యమంత్రి తో పాటు 18 మంది మంత్రులు ఉండాల్సి ఉండగా కేవలం 12 మందిని మాత్రమే తీసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేశారు. మరో ఆరుగురు మంత్రులను అప్పట్లో భర్తీ చేయలేక పోయారు. మొదటి మంత్రివర్గంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు మంత్రివర్గంలో స్థానం లభించింది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోదరుడైన వెంకట్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు లభించడంతో అప్పట్లో రాజగోపాల్ రెడ్డి ని మంత్రి పదవి వరించకుండా పోయింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు నియోజకవర్గాలు కులాల వారీగా సరిచూసి మంత్రివర్గ విస్తరణ చేపట్టనున్నట్లుగా అధిష్టానం అప్పట్లో ప్రకటించింది. కానీ పళ్ళు దఫాలుగా మంత్రివర్గ విస్తరణ ఉందంటూ ప్రచారం జరిగిన నేటి వరకు మంత్రివర్గ విస్తరణను అధిష్టానం భర్తీ చేయలేకపోయింది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాలలో బీసీ, ఎస్సీ బిల్లులను ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల నుంచి పలువురు ఎమ్మెల్యేలు మంత్రివర్గంలో స్థానం కోసం అధిష్టానాన్ని కలుస్తున్నారు. మంత్రివర్గంలో స్థానం కోసం ఇప్పటికే పలువురు రెడ్డి సామాజిక వర్గం ఎమ్మెల్యేలు మంత్రివర్గంలో స్థానం కోసం తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ సమయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఇప్పటికే ఇద్దరు మంత్రులు రెడ్డి సామాజిక వర్గం నుంచి మంత్రివర్గంలో ఉండడంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఈసారి మంత్రివర్గంలో స్థానం లభిస్తుందా లేదా అన్నది ప్రశ్నగానే మిగులుతున్నదని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మంత్రివర్గ కూర్పులో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించడం కోసం కాంగ్రెస్ అధిష్టానం పెద్దలు ఇటీవల రాష్ట్ర నాయకులతో అనేక దఫాలు చర్చలు జరిపి కసరత్తులు చేస్తున్నట్లుగా తెలుస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు మంత్రులు అధిష్టానంతో తమ అభిప్రాయాలను చెప్పినట్లుగా తెలుస్తోంది. జూన్ నెల మొదటి వారంలో మంత్రి వర్గం విస్తరణ ఉంటుందంటూ మరో మారు ప్రచారం జరుగుతున్నది. ఈసారైనా మంత్రివర్గ విస్తరణ జరుగుతుందా, జరిగితే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మంత్రి పదవి వరిస్తుందా అన్నది తేలాల్సి ఉంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రం మంత్రివర్గంలో స్థానం కోసం తన ప్రయత్నాలను ముమ్మరంగా చేస్తున్నట్లుగా తెలుస్తుంది. వెనకబడిన మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిపోయిన మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎమ్మెల్యే పదవితో పాటు మంత్రి పదవి లభిస్తే మరిన్ని నిధులను తెచ్చి అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. హైదరాబాద్ కు కూత వేటు దూరంలో మునుగోడు నియోజకవర్గం ఉన్న అభివృద్ధిలో మాత్రం వెనకబడిపోయిందని చెప్పవచ్చు. ఫ్లోరిన్ నీటితో సతమతమవుతున్న ప్రజలు, చదువుకున్న యువకులు ఎక్కువమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం హైదరాబాద్, నల్లగొండ వంటి పట్టణాలకు వలసలు పోతున్నారు. నియోజకవర్గంలో సాగునీరు ప్రాజెక్టులు లేకపోవడం మునుగోడు వ్యవసాయ రంగంలో వెనకబడిపోయిందని చెప్పవచ్చు. కేవలం వర్షాధార పంటలపై రైతులు ఎక్కువగా ఆధారపడి సాగు చేస్తుంటారు. సకాలంలో వర్షాలు కురియకపోతే వ్యవసాయ రంగం కుదేలైపోవడం రైతులు అప్పుల పాలైపోవడం ఇక్కడ ప్రతి సంవత్సరం జరుగుతూ ఉన్నదే. రోడ్లు, విద్యుత్తు సౌకర్యాలు కొంతమేర అభివృద్ధి సాధించినా భారీ ప్రాజెక్టులకు అవసరమైన విద్యుత్ సౌకర్యం లేకపోవడం కొంత పారిశ్రామిక అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నదని చెప్పవచ్చు. గత ఉప ఎన్నికల సందర్భంగా అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం సుమారు 500 కోట్ల మేర వివిధ పథకాల కోసం నిధులు కేటాయించి నియోజకవర్గానికి




కొంతమేర లబ్ధి చేకూర్చడం వల్లనే నేటి వరకు ఆ పనులు జరుగుతున్నట్లుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. గట్టుప్పల్ నూతన మండలం గా ఏర్పాటు చేయడం, చండూరు, చౌటుప్పల్ మండలాలను మునిసిపాలిటీలుగా ఏర్పాటు చేయడం, 18 కోట్లతో సర్వేల్లో నూతన గురుకుల పాఠశాల భవనాలను నిర్మాణం చేయడం అభివృద్ధికి కొంత ఊతం కలిగించినట్లుగా తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కృష్ణ నీటితో లక్ష్మణపురం, చర్లగూడెం ప్రాజెక్టులను చేపట్టినా అవి నేటికీ పూర్తి కాకపోవడం ప్రజలను నిరాశకు గురి చేస్తున్నది. అభివృద్ధి పనులపై సమీక్షలు చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం కోసం దృష్టి సారించిన అది అప్పట్లో సాధ్యం కాలేదు. దీనితో నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. ఇందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసి ఆయా శాఖల మంత్రులకు, అధికారులకు అందించి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, చిన్న నీటి చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధను చేపట్టినట్లుగా సమీక్షల ద్వారా తెలుస్తుంది. విద్య, విద్యుత్తు, రోడ్లు ఇతర అభివృద్ధి పథకాల కోసం నిరంతరం అధికారులతో సమీక్షలు చేపడుతూ అభివృద్ధిని వేగం పెంచడానికి కృషి చేస్తున్నారు. ఇటీవల గ్రామీణ రోడ్ల నిర్మాణాలకు రోడ్లకు 168 కోట్ల రూపాయలను మంజూరు చేయించి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. 20 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాల ను మంజూరు చేయించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలంటే మంత్రి వర్గంలో స్థానం లభిస్తే మరింత ముందుకు తీసుకు వెళ్ళవచ్చునని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో వివరిస్తున్నట్లుగా తెలుస్తుంది. మరి మునుగోడు నియోజకవర్గానికి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఈసారి జరిగే మంత్రివర్గ విస్తరణలో అవకాశం లభిస్తుందా లేదా అన్నది త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో తేలనున్నది.

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులు




**చింతలపాలెం, జూన్ 3 (ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్టు తహశీల్దార్ తుమ్మల సురేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి రెవెన్యూ చట్టం అమలులో భాగంగా ఈ సదస్సులు జరుగుతున్నాయన్నారు. చింతలపాలెం మండలం రేబల్లె గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి ప్రారంభ సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులకు అవసరమైన సేవలను వారివారి గ్రామాలలోనే అందించడం ద్వారా భూ సమస్యలను వేగంగా పరిష్కరించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చేయవచ్చు అని అన్నారు. రేబల్లెలో నిర్వహించిన సదస్సులో భూ సమస్యలపై 8 ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వాసు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ రెఫరీగా కొంపెల్లి వీరస్వామి



**గరిడేపల్లి, జూన్ 3(ప్రజా జ్యోతి):**నేషనల్ బీచ్ కబడ్డీ రెఫరీగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి వీరస్వామి ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మచిలీపట్నం బీచ్ లో ఈ నెల ఐదు నుంచి 8 వరకు నిర్వహించి 12వ జాతీయస్థాయి బీచ్ కబడ్డీ పోటీలలో టెక్నికల్ అఫీషియల్ (అంపైర్) గా వీరస్వామి ఎన్నికైనట్లు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేశం ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ జాతీయ స్థాయి పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని రెఫరీగా ఎంపికైన వీరస్వామి తెలిపారు.గతంలో 49వ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో కూడా తాను రెఫరీగా పనిచేసినట్లు ఆయన తెలిపారు.వీటితోపాటు వివిధ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఉన్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్ జాన్సన్ గ్రామర్ స్కూల్ సిబిఎస్ సి నాచారంలో కబడ్డీ కోచ్ గా విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.వీరస్వామి ఎంపికపై గ్రామస్తులు,కబడ్డీ క్రీడ అభిమానులు,క్రీడా కారులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌తోనే సొంతింటి కల సహకారం

**ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు.**

**పీసీసీ సభ్యులు పెండెం రామానంద్.**

**నర్సంపేట :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే పేదల సొంతింటి కళ నెరవేరుతుందని,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.మంగళవారం నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 334 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. అనంతరం రామానంద్ మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.గత 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క కుటుంబానికి కూడా ఇల్లు ఇవ్వలేదని ఎద్దేవ చేశారు.

# ఆ విత్తనాలు... అధిక దిగుబడి నిచ్చే మేలురకం వంగడాలు

రైతు మేలు కోసం కృషి చేస్తున్న శాస్త్రవేత్తలు, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

ఈనెల 12న గ్రామ ఏరువాక నిర్వహించాలి

నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 03,( ప్రజాజ్యోతి ): రైతుకు మేలు చేసేందుకు శాస్త్రవేత్తల కృషి ఫలితంగా అభివృద్ధి చెందిన కొత్తరకం విత్తనాలను వాడి రైతులు అధిక దిగుబడి సాధించాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). మంగళవారం మిర్యాలగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే లక్ష్యంగా రైతులతో కలిసి నిర్వహించిన 'నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముక లాంటి వారు మరీ ముఖ్యంగా మన మిర్యాలగూడ నియోజకవర్గం మన దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణ లాంటిదన్నారు. నియోజకవర్గంలో సాగర్ ఎడమ కాలువ ఉండటం వలన ఆయకట్టు లో వరి సాగు పైనే ఆధారపడే రైతులు అధికంగా ఉన్నారన్నారు.రైతుకిఅధిక దిగుబడి రావాలి అంటే నీరు ఎంత ముఖ్యమో సరైన విత్తనం



కూడా అంతే ముఖ్యం అందుకే రైతులకు అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందిస్తే రైతులు మరింత లాభపడే అవకాశం ఉంటుందన్నారు దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు అధిక దిగుబడి నిచ్చే వినూత్న వంగడాలు కె ఎన్ ఎం 1638 రకం విత్తనాలను అభివృద్ధి చేశారన్నారు. ఈ విత్తనాలు వాడటం వలన రైతులకు 10 నుంచి 15 శాతం దిగుబడి అధికంగా వస్తుందన్నారు. వాటిని మినీ కిట్ రూపంలో రైతులకు అందించేందుకుఈ వినూత్న పథకాన్ని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,శాస్త్రవేత్తలకు రైతన్నల తరుపున కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ పథకంలో భాగంగా వారు అందజేస్తున్న ఈ విత్తనాలను రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తియైన విత్తనాన్ని తోటి రైతు సోదరులకు




తక్కువ ధరకే అందజేయాలి అని కోరారు. వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ నెలలో భూసారం తగ్గి పంటలు రోగాల బారిన పడతాయని, అందుకే రైతులు పచ్చి రొట్ట ఎరువులను సాగు చేసి కలియ దున్నటం వల్ల నేలలో సారం పెరిగే అధిక దిగుబడును పొందవచ్చు అన్నారు. తొలకరి వర్షాలు మొదలయ్యాయని జూన్ 12వ తేదీన ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులందరూ గ్రామ గ్రామాన ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించాలని, దుక్కులను కలయదున్నాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఇంచార్జ్ ఏ డి ఏ సైదా నాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ జిందా, పోలగాని వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, ధర్మానాయక్, సూర్య నాయక్, చల్లారెడ్డి, శ్రీనివాస్ ఏఈవోలు షఫీ, రమేష్, గోపి, బిందు, ఆఫ్రిన్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక లాభాలు

లి జిల్లా శాస్త్రవేత్త రాజా మధు శేఖర్




గరిడేపల్లి, జూన్ 3(ప్రజా జ్యోతి): నాణ్యమైన విత్తనాలతో పంటల దిగుబడి గణనీయంగా పెరుగుతుందని నల్గొండ ఏరువాక కేంద్రం జిల్లా శాస్త్రవేత్త రాజా మధు శేఖర్ అన్నారు.మండల కేంద్రమైన గరిడేపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనం యొక్క ప్రాముఖ్యత,యూనివర్సిటీ నుంచి విడుదల చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఉపయోగించడం ద్వారా కలిగే లాభాలను ఆయన రైతులకు వివరించారు.నాణ్యమైన విత్తనాన్ని ఉపయోగించడం ద్వారా అనేక లాభాలు ఉంటాయని మంచి విత్తనం వాడినప్పుడు పది నుంచి 15 శాతం దిగుబడును పెంచుకోవచ్చు అన్నారు.ఈ విత్తనాన్ని రైతులు సాగు చేసిన అనంతరం పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతులకు తక్కువ ధరలకు అందజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, జూన్ 03,( ప్రజాజ్యోతి ): అనుకోని సంఘటనతో విపత్తుకు గురైన బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) అన్నారు. మంగళవారం 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఊట్ల సరళ కు లక్ష 75 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే బిఎల్ఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యత కుటుంబాలు దరఖాస్తు చేసుకున్న వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. బాధితులకు అండగా రిలీఫ్ ఫండ్ విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, క్రికెటర్ జానీ, ఆళ్లగడప గిరిధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, శ్రీనివాస్ రాథోడ్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు అడ్డంకులు కలిగించొద్దు



అఖిలపక్ష నాయకుల ఏకాభిప్రాయం

నేరేడుచర్ల జూన్ 3 (ప్రజా జ్యోతి)ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయనున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు సంఘసంస్కర్తలైన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ఎవరూ అడ్డంకులు కల్పించొద్దని పట్టణంలోని అఖిలపక్ష నాయకులు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రధాన కూడలి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి పక్కన తాత్కాలికంగా అంబేద్కర్ జ్యోతిరావు పూలే దంపతుల ఫ్లెక్సీలను ఆవిష్కరించిన వెడల్పులో భాగంగా రాగి చెట్టుకింద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం జరిగిందని అప్పటి పాలకులు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన కూడలిలో పునర్ నిర్మిస్తామని మాట ఇచ్చి,,,తప్పినందున ఈ రోజున అఖిలపక్ష ఆధ్వర్యంలో అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశామని కానీ విద్యుత్ శాఖ వారు అడ్డు వస్తున్నందున సంబంధిత మున్సిపాలిటీ వారు తాసిల్దారు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉన్నదని వారు కోరారు శంకుస్థాపన కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఇంజమూరి వెంకటయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను ఎంఆర్పిఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు యడవల్లి చంద్రయ్య డాల్ఫిన్ శ్రీనివాస్ తక్కెళ్ళ నాగార్జున శంకర్ రెడ్డి నీలా రామ్మూర్తి టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ జిల్లా నాయకులు వాస కరుణాకర్ కాలం నాగయ్య కొమ్రాజు వెంకట్ పరికే భరత్ పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులకు ఆయా గ్రామాలలోని రైతులందరూ హాజరయ్యే విధంగా చూడాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ జూన్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఈనెల 3 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ఆయా గ్రామాలలోని రైతులందరూ హాజరయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె కేతేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల పై తహసిల్దార్, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కేతేపల్లి మండలంలో మొదటి రోజు నిర్వహించిన రెవెన్యూ సదస్సుల పై వివరాలను ఇన్చార్జి తహసిల్దార్ ఎం ఏ సత్తార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి దరఖాస్తులు వచ్చాయని.....? సదస్సులకు ఎంతమంది హాజరయ్యారని....? అడిగారు. రెవెన్యూ సదస్సులకు అందరు హాజరవుతున్నారా.....? ఏమైనా సమస్యలు ఉన్నాయా.....? అని అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా ఆయా గ్రామాల్లో సదస్సు నిర్వహించే విషయాన్ని ముందే టాంటాం ద్వారా ప్రజలకు తెలియజేయాలని, అంతేకాక గ్రామంలో ఉన్న రైతులందరూ సదస్సుకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కరించాలని ఆమె సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని తెలిపారు.

# విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయం









ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఏ .జానయ్య

**భవిత కేంద్రం నిర్మాణ పనులను తనిఖీ**

**నల్గొండ జూన్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రానున్న రెండు, మూడేళ్ళలో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆశయమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఏ .జానయ్య తెలిపారు. ఇందుకుగాను 430 మంది వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల పర్యవేక్షణలో నాణ్యమైన విత్తనాలను రూపొందించి వాటిని రాష్ట్రంలోని 11 వేల రెవెన్యూ గ్రామాలలోని 40 వేల మంది రైతులకు ఫౌండేషన్ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. "నాణ్యమైన విత్తనం- రైతు నేస్తం" పేరున వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన ఫౌండేషన్ సీడ్ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధుల ద్వారా 300 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మంగళవారం నుండి రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల ద్వారా రెవెన్యూ గ్రామానికి ముగ్గురు లేదా నలుగురు రైతుల చొప్పున ఈ ఫౌండేషన్ సీడ్ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన విత్తనాలను ఎంపిక చేసిన రైతులు ఈ సంవత్సరం వాటిని వినియోగించి మంచి పంటలు పండిస్తే వచ్చే సీజన్ కు వారు ఆ విత్తనాన్ని వినియోగించుకోవడంతో పాటు, ఇతర రైతులకు ఇదే విత్తనాన్ని సరఫరా చేస్తే విత్తనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రానున్న సీజన్లో మంచి పంటలు పండించుకోవచ్చని అన్నారు. "నాణ్యమైన విత్తనం- రైతు నేస్తం" పేరుమీద మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్ కు ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి రైతు వేదికలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులు నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసినట్లయితే తిరిగి దానిని ఇతర రైతులకు ఇవ్వడం ద్వారా రానున్న రెండు, మూడు ఏళ్లలో రాష్ట్రంలో విత్తన రంగంలో స్వయం సమృద్ధి సాధించిన వారమవుతామని అన్నారు. ఈ సంవత్సరం తొలకరి ముందే ప్రారంభమైనందున కొన్ని గ్రామాలలో నకిలీ విత్తన కంపెనీలు విత్తనాల పేరిట రైతులను మోసం చేసేందుకు సిద్ధమయ్యాయని, నకిలీల బెడద లేకుండా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన రిజిస్టర్డ్ విత్తనాలనే వాడాలని ఆయన కోరారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సీడ్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఒకవేళ విత్తన వినియోగంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఏర్పడితే వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల దృష్టి తీసుకురావాలని కోరారు. యాసంగిలో వరికి బదులుగా పప్పు ధాన్యాలు పండించాలని, దాని ద్వారా దీర్ఘకాలంలో నేల సారవంతంగా ఉండటమే కాకుండా, మంచి గిట్టుబాటు ధరలు వచ్చేందుకు, రైతుకు లాభదాయకంగా ఉండేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల రైతులు మోసపోకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా విత్తనాలను రూపొందించి వాటిని రైతులకు పంపిణీ చేయడం ద్వారా తిరిగి రైతులు అదే విత్తనాలను ఉపయోగించి నాణ్యమైన పంటలు పండించుకునేందుకు చేపట్టిన విత్తన పంపిణీ కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. నల్గొండ జిల్లాలో ఉన్న 564 రెవెన్యూ గ్రామాలలో గ్రామానికి ముగ్గురు లేదా నలుగురు చొప్పున రైతులకు ఇన్పుట్ సీడ్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో 12 లక్షల ఎకరాలలో వ్యవసాయ సాగుకు ఆవకాశం ఉందని, అనేకమంది రైతులు వివిధ విత్తనాల కొనుగోలు సందర్భంగా నకిలీ విత్తనాల బారిన పడి మోసపోతున్నారని, అలా కాకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ఫౌండేషన్ సీడ్ పంపిణీ చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఒకే రకమైన విత్తనాన్ని వాడటం వల్ల పురుగుల బెడద ఎక్కువగా ఉండి నష్టపోయే అవకాశం ఉందని, అందువల్ల రైతులు రిజిస్టర్ సీడ్ నే వాడాలని, ఒకే విత్తనం కాకుండా వివిధ రకాల విత్తనాలు వాడాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలో వరితోపాటు, పత్తి, పప్పు ఎక్కువగా సాగు చేస్తున్నారని, వరికి సంబంధించి విత్తనానికి ఎవరిపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా మన రైతులే సరైన వరి విత్తనాలు ఉత్పత్తి చేస్తున్నారని, ఆ విత్తనాలు వాడడం ద్వారా ఉత్పాదకత పెరుగుతుందని, నకిలీ విత్తనాల బారిన పడకుండా ఉండొచ్చని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1600 మంది రైతులకు అన్ని రెవెన్యూ గ్రామాలలో ఇన్పుట్ సీడ్ ను అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన కనగల్ రైతు పల్లేటి రాంరెడ్డి మాట్లాడుతూ రెండవ పంటలో తప్పనిసరిగా పప్పు ధాన్యాలు, ఇతర పంటలు సాగు చేసే విధంగా ప్రభుత్వమే చొరవ తీసుకోవాలని, ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. మరో రైతు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పప్పుధాన్యాలను ప్రోత్సహించడంతోపాటు, విత్తనాలు సరఫరా చేయాలని, ఈ ప్రాంతంలో కందులకు ఎక్కువగా డిమాండ్ ఉందని, కంది విత్తనాలను పంపిణీ చేస్తే రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్, సంచాలకులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మేలైన విత్తనం ఎంపిక, వాటి ప్రయోజనాలు, వరికి బదులుగా వేసే ప్రత్యామ్నాయ పంటలు, పురుగుమందుల వాడకం తగ్గింపు తదితర అంశాలపై రైతులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి తో కలిసి రైతులకు వరి ఫౌండేషన్ సీడ్ ను పంపిణీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజ్, తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ నిర్మాణంలో ఉన్న ఎమ్మార్సీ భవనం, భవిత కేంద్రం నిర్మాణ పనులను తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో ర్యాంపు, రైలింగ్, టాయిలెట్లు వంటి ముఖ్యమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్లను ఆదేశించారు. కాగా ప్రాథమిక పాఠశాలలో సుమారు 7.8 లక్షల రూపాయల వ్యయంతో తో ఒక హాలు, సిడబ్ల్యూఎస్ టాయిలెట్లనిర్మాణాన్ని చేపట్టిన విషయం తెలిసిందే.... అనంతరం జిల్లా కలెక్టర్ అనిశెట3 దుప్పలపల్లి లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ఆకస్మికంగా తనిఖీ చేసి భూముల సమస్యల పరిష్కారానికై స్వీకరిస్తున్న దరఖాస్తులు, సమస్యలు, తదితర అంశాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ పరుశురామ్, తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి



**రామన్నపేట జూన్ 3( ప్రజా జ్యోతి)** సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడుతున్న తనకు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన పిసిసి నాయకుడు శ్రీ భావన ఋషి హౌసింగ్ సొసైటీ కార్యదర్శి పున్నా రమేష్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మంగళవారం గాంధీభవన్లో కలిసి వినతి పత్రం సమర్పించారు. వినతిపత్రం వెంట మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశం గారి మద్దతు లేఖలను అందజేశారు విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశానని పార్టీ కష్ట కాలంలో పార్టీ శ్రేణులకు వెన్నుదన్నుగా నిలిచి పార్టీ అభ్యున్నతికి తనవంతు ప్రయత్నం చేశానని పిసిసి అధ్యక్షుడికి వివరించారు.

## రెవిన్యూ సదస్సులో రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ



**చిట్యాల జూన్ 03(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల మండలం పెద్ద కాపర్తి వట్టిమర్తి గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా భూభారతి చట్టం ఈనెల 3 నుండి అమలులోకి రావడంతో రైతుల నుండి పెద్ద కాపర్తి గ్రామంలో 48 దరఖాస్తులు వట్టిమర్తి గ్రామంలో 41 దరఖాస్తులు రావడం జరిగింది.అనంతరము ఎమ్మార్వో జి కృష్ణ నాయక్ మాట్లాడుతూ భూభారతి చట్టం గురించి రైతులకు వివరించడం జరిగింది. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిధిలో ఉన్నంతవరకు తాసిల్ కార్యాలయంలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి డిప్యూటీ ఎమ్మార్వో విజయ ఆర్ ఐ జాని షరీఫ్ రమేష్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాల్వ లో వ్యర్థాలు తొలగింపు




**చిట్యాల జూన్ 03(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల మున్సిపాలిటీలో100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం నాడు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో పెద్ద మురుగు కాలువలో వ్యర్థాలను తొలగించే ప్రక్రియ చేపట్టారు. అదేవిధంగా వివిధ వార్డుల్లో తడి పొడి చెత్త సెగ్రిగేషన్ కి సంబంధించి వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపార సముదాయాలకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాల్సిందిగా నోటీసులు జారీ చేయడం జరిగిందని కమిషనర్ దండు శ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**తుంగతుర్తి, జూన్ 3,(ప్రజా జ్యోతి):** రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ గ్రామ సదస్సు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించి భూ సమస్యలున్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం అని అన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గరిడేపల్లి మండలంలో ఇప్పటివరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. గ్రామాల వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల నుండి రెవెన్యూ అంశాలపై దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలకు సంబంధించిన దరఖాస్తులన్నింటికీ రైతులు.తప్పకుండా రసీదులు తీసుకోవాలని ను ఏర్పాటు చేసి వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులు రాయడానికి సహకరి సహకరిస్తారని అన్నారు. ఎక్కువ శాతం దరఖాస్తులు తాసిల్దార్, ఆర్డీవో స్థాయిలోనే పరిష్కరించబడతాయని తెలిపారు .జిల్లాలోని 23 మండలాల్లో 32 గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు ఇప్పటివరకు పూర్తయ్యాయని అన్నారు. నేటి వరకు రెవెన్యూ సదస్సుల ద్వారా 91 దరఖాస్తులు రైతుల నుంచి అందాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి, డిఆర్డిఏ వీడీ అప్పారావు, ఆర్డీవో వేణుమాధవ్ ,డిపిఓ యాదయ్య ,తాసిల్దార్ హరిప్రసాద్ , రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం



**చండూరు జూన్ 3 (ప్రజా జ్యోతి):** నాణ్యమైన విత్తనం రైతన్న నేస్తం కార్యక్రమంలో భాగంగా చండూరు మండల బంగారిగడ్డ గ్రామంలో క్లస్టర్ రైతు వేదికలో మంగళవారం నిర్వహించబడిన రైతు సదస్సు లో మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతుల చొప్పున వరి, పెసర మినికిట్స్ పంపిణీ చేశారు ఇందులో భాగంగా 32 మంది రైతులకు వరి 10 కేజీలు 16 మంది రైతులకు, పెసర మూడు కేజీలు చొప్పున విత్తనాల పంపిణీ చేశారు కార్యక్రమంలో చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నలపరాజు రామలింగయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కదారి నరసింహ,ఎఫ్ ఏ సి ఎస్ డైరెక్టర్ కట్ట బిక్షం,కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ సజావుద్దీన్, తాజా మాజీ ఎంపిటిసి, పల్లె వెంకన్న, తాస్కానిగూడెం మాజీ సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ ఇరిగి రాజు, మాజీ సర్పంచ్ మేకల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సరికొండ ముత్యాలు,అగ్రికల్చర్ ఏవో, అగ్రికల్చర్ ఏఈఓ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు,తదితరులు పాల్గొన్నారు...

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**చండూరు జూన్ 3 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలో మంగళవారం,భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పేద ప్రజలకు ఇబ్బంది కలగకుండా మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయడాన్ని హర్షిస్తూ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి బిజెపి నాయకులు, రేషన్ బియ్యం తీసుకుంటున్న పేద మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేయడం జరిగింది. కరోనా కాలం నుండి దాదాపు నాలుగేండ్లుగా ఉచితంగా బియ్యం ఇస్తున్న మోదీ ప్రభుత్వానికి ప్రజలు జేజేలు పలికారు. మోదీ పేదల సంక్షేమం కోసం నిరంతరం తపిస్తూ పేదల పక్షపాతి అనిపించుకుంటున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు జిల్లా కౌన్సిల్ సభ్యులు



భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, అన్నెపర్తి యాదగిరి, రావిరాల శ్రీను, ఇరిగి ఆంజనేయులు, కల్లెం సురేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, పార్టీ ఉపాధ్యక్షులు పల్లెగోని చంద్రమౌళి, గండు శ్రీకాంత్ గౌడ్, పార్టీ కార్యదర్శి బూతురాజు వేణు, కోశాధికారి మంచుకొండ సాగర్, మున్సిపల్ కార్యవర్గ సభ్యులు కారింగు రాజు, బూత్ అధ్యక్షులు చిట్టిపోలు వెంకటేశం, చెరుపల్లి కృష్ణ, ఉచిత బియ్యం తీసుకుంటున్న ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల ప్రణాళికలో భాగంగా అవగాహన ర్యాలీ

**చండూరు జూన్ 3(ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వందరోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం పురపాలక కార్యాలయం నుంచి బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు మున్సిపల్ కమిషనర్ పుష్పలత పాల్గొని వారు మాట్లాడుతూ వంద రోజుల ప్రణాళికలో పారిశుద్ధం,పట్టణ అభివృద్ధి, నీటి సమస్యలకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్




మేనేజర్,ఈఈ, వార్డు ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితోనే భూ సమస్యలు పరిష్కారం

**-నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య**

**-ప్రారంభమైన భూభారతి రెవిన్యూ సదస్సులు**

**నిడమనూరు,జూన్ 3,(ప్రజాజ్యోతి ):**భూభారతితోనే భూ సమస్యలు



శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం (2025) చేప్పందని నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య, నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యంలు అన్నారు.భూ భారతి రెవిన్యూ సదస్సులు భూ భారతి చట్టం (2025 )అమలులో భాగంగా జూన్ 3 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలులో భాగంగా మంగళవారం నిడమనూరు మండలంలో బొక్కమంతుల పహడ్ రెవిన్యూ గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సులు నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య , నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతిసత్యంలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ భారతి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బొక్కమంతుల పహడ్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో భూభారతి రెవిన్యూ సదస్సు లో 46మంది భూ యాజమానులు,రైతులు తమ భూమి రికార్డుల యందు పలు సమస్యలున్నట్లూ దరఖాస్తులు చేసుకున్నారు.అదేవిధంగా రైతులు అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా మరి ఇతర భూ సమస్యలు ఉన్న భూ భారతి సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే భూ భారతి సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే రెవిన్యూ అధికారులు పరిశీలించి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ అవకాశాన్ని రైతులు,సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్ఐ డి.రాజవిక్రమార్క,ఆర్ ఐ సందీప్,సీనియర్ అసిస్టెంట్ టివి మోహన్ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హఫీజ్,బి సైదులు,జే.ఈశ్వర్ ,బి.ఆంజనేయులు,సిహెచ్ జనార్ధన్, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనాలు

**: పిఎసిఎస్ చైర్మన్ టిపిసిసి సభ్యులు డాక్టర్ వేణుధ రెడ్డి**




**మల్లేపల్లి,జూన్ 3, ( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ప్రభుత్వం ఇస్తున్న ఫౌండేషన్ పత్తి విత్తనాలను మల్లేపల్లి రైతు సహకార సంఘం చైర్మన్ డాక్టర్ వేణు రెడ్డి చేతుల మీదగా రైతులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రెవిన్యూ గ్రామపంచాయతీ తరపున ఇద్దరు రైతుల చొప్పున ఫౌండేషన్ పత్తి విత్తనాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పాషా, వ్యవసాయ మండల అధికారి జానకిరాములు, ఏఈవోలు తదితర నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.


# రెవిన్యూ సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 03(ప్రజాజ్యోతి):**రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.మంగళవారం మునగాల మండలం కొక్కిరేణి,చిలుకూరు మండలం కొండాపురం గ్రామాలలో జరుగుతున్న రెవిన్యూ సదస్సుల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే విధంగా కొత్తగా తీసుకొచ్చిన భూ భారతి చట్టం అమలులో భాగంగా మంగళవారం జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సదస్సుల ద్వారా భూభారతి చట్టంని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని చెప్పారు. రెవెన్యూ అధికారులు మానవీయ



కోణంలో భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లుగా గుర్తుచేశారు.ఆ తర్వాత మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రములోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా,రెండో దశలో మే 5 నుంచి జిల్లాకి ఒక మండలం పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా గరిడేపల్లి మండలంలో 11 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దగఖాస్తులని స్వీకరించామని తెలిపారు.అట్టి ధరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమస్యలను పరిష్కరించడం



జరుగుతుందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.సూర్యాపేట పట్టణం శాంతినగర్ లోని రవికృష్ణ రైస్ మిల్లుని, సి డబ్ల్యూ సి గోదాం లను ఆకస్మికంగా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.అట్టి దరఖాస్తులను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్లు రామకృష్ణ రెడ్డి, ధ్రువకుమార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 03(ప్రజాజ్యోతి):** సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు, ఆర్బీఎస్కే వైద్యాధికారులు, ఉప జిల్లా వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగి, చికెన్ గునియా, మలేరియా, టైఫాయిడ్ జ్వరాల వంటి వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ చేయించాలని నిల్వ నీరు ఉన్నచోట మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారీగా పిహెచ్ఈఎల్ నుండి సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసులను వివరాలను తెప్పించి ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదైతే చుట్టుపక్కల అన్ని నివాస గృహాల వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ కూడా తాగునీరు కలుస్తాం కాకుండా నీటి సరఫరాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. డ్రైడే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 100 బర్త్ ప్లానింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డెలివరీలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని, గర్భిణీలకు అన్ని చెకప్ లు జరిపించి సేవలందించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ టీకా వ్యాధి నివారణ కార్యక్రమం క్రమం తప్పకుండా పాటించాలని తెలిపారు. క్షయ, కుష్టు వ్యాధి, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులందరికీ క్రమం తప్పకుండా మందులు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు మధ్యాహ్నం వేళలో తమ పరిధిలోని సబ్



సెంటర్ లను తనిఖీలు చేయాలని రాని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చంద్రశేఖర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కోటిరత్నం, డిప్యూటీ డిఎంహెచ్వో కోదాడ జయమానూరి, డాక్టర్ నాజ్యు, డాక్టర్ శ్రీశైలం, వైద్య అధికారులు, ఆర్ బి ఎస్ కే సిబ్బంది, ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఒత్తిడిని అధిగమించడానికి యోగా శిక్షణా తరగతులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 03(ప్రజాజ్యోతి):**శాంతి భద్రతల రక్షణ,ముఖ్యమైన బందోబస్తులు,పండగల విధులు,ప్రజల రక్షణ,మొదలగు నిత్య విధులతో పని ఒత్తిడి గురవుతున్న పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ పోలీసు సిబ్బందికి యోగా శిక్షణా తరగతులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం నందు యోగా శిక్షణ తరగతులను ప్రారంభించారు.వారం రోజులపాటు పోలీసు సిబ్బందికి మానసిక ఒత్తిడిని అధిగమించే విధంగా యోగా తరగతులు ఉంటాయి.అర్మడ్ సిబ్బందితోపాటు



విశ్రాంతిలో ఉన్న సిబ్బంది ఈ శిక్షణ తరగతులకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమం లో ఏ ఆర్ డి.ఎస్.పి నరసింహ చారి, యోగ శిక్షకులు పాపిరెడ్డి గురూజీ, ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా భూముల జోలికి రావద్దు




**మల్లేపల్లి,జూన్ 3, ( ప్రజా జ్యోతి):** దేవరకొండ ఆర్డిఓ ఆఫీస్ వద్ద కొండమల్లేపల్లి మండలం జానీగాని తండా, దేవరోనితండా రైతులు ధర్నా నిర్వహించడం జరిగింది.కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన పెండ్లిపాకల, గుడితండ గ్రామస్తులకు మండల పరిధిలోని దేవరోని తండా, జానీగానీ తండా గ్రామాలలో రిహాబిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గాను ప్రభుత్వం చేస్తున్న సర్వే నిలిపివేయాలని రెండు తండాలకు చెందిన రైతులు మంగళవారం దేవరకొండలో ఆందోళన చేపట్టారు.పెండ్లిపాకల రిజర్వాయర్లో భూములు కోల్పోతున్న ఆయా గ్రామాల భూ నిర్వాసితులకు వారి గ్రామాల్లోనే భూములు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దేవరకొండ ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి దండ వేసి దేవరకొండ బస్టాండ్ ఎదుట రాస్తారోకో చూపెట్టారు. అనంతరం ఆర్డీవో వినతిపత్రం అందజేశారు.

## సీఎం ఇంటి ముట్టడించైన రైతుల పంట రుణమాఫీ అమలు సాధించాలి

**: కాసాల వెంకట్ రెడ్డి**



**చందూరు జూన్ 3 ( ప్రజా జ్యోతి):** ప్రతి రైతుకు రెండు లక్షల పంట రుణమాఫీ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మాట ఇచ్చి రైతులను దగా చేసిందని సీఎం ఇల్లు ముట్టడించైనా రైతు పంట రుణమాఫీ అమలు సాధించాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. చందూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పిన మాటలు నమ్ముకొని చాలామంది రైతన్నలు తమ యొక్క పంట రుణాలు రెన్యువల్ చేసుకోకుండా ఉండిపోయారని, దీంతో రైతుల యొక్క పంట రుణ భారం బ్యాంకుల్లో పెరిగిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో రైతు పంట రుణమాఫీ అమలు అయ్యేవరకు రైతులు తమ యొక్క గళం మూగ పోవద్దని రైతులంతా ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గేదెను ఢీకొన్న ద్విచక్ర వాహనం

**: యువకుడు మృతి**



**గరిడేపల్లి,జూన్ 3(ప్రజా జ్యోతి) :** గేదెను ఢీకొని ద్విచక్ర వాహనంపై యువకుడు మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి గరిడేపల్లి మండలం కోదండరామపురం గ్రామానికి చెందిన మచ్చ సందీప్ (31) అనే వ్యక్తి హుజూర్నగర్ వైపు నుంచి గరిడేపల్లికి మోటార్ సైకిల్ పై వస్తుండగా రాయినిగూడెం గ్రామ శివారులోని రైస్ మిల్లు సమీపంలో గేదెను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో సందీప్ కి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# మేలైన సమాజం కోసం జెవివి విస్తృత ప్రచారం

పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, మేలైన ఆహార వినియోగంపై

మూడు మండలాల్లో గ్రామ గ్రామాన అవగాహన సదస్సులు

**మిర్యాలగూడ, జూన్ 03,( ప్రజాజ్యోతి ):** మేలైన, ఆరోగ్యకరమైన సమాజం కోసం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 నుండి త్రిపురారం దామరచర్ల వేములపల్లి మండలాలలో గ్రామ గ్రామాన అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోల శ్రీనివాసులు తెలిపారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలను చైతన్యవంతం చేసేందుకు డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి అనుమతి, సహకారం తో ఏప్రిల్ 25 నుండి త్రిపురారం, ధామరచర్ల, వేముల పల్లి మండలాలో దాదాపు 31 గ్రామాలకు వెళ్లిఉపాధి హామీ పనులు చేసే కూలీలను కలిసి



నాణ్యంగా పనులు చేసి, పర్యావరణాన్ని రక్షించు కోవాలని కోరేమన్నారు. పర్యావరణను హాని చేసే ప్లాస్టిక్ వాడవద్దని, కృత్రిమ పానీయలు వాడకుండా సహజ పానీయలు వాడాలని వారికి అవగాహన కల్పించామన్నారు. మార్కెట్లకు కృత్రిమంగా తయారయ్యే నూనెలు కాకుండా గానుగ ద్వారా పట్టించిన వంట నూనెలు వాడాలనిఅ ల్యూమినియం పాత్రల బదులు స్టీల్, మట్టి, ఇనుప పాత్రలు వాడాలని, జనరిక్ మందులు వాడాలని కోరినట్లు తెలిపారు.రక్త పరీక్షలు ప్రభుత్వ ధవాఖానాలో చేయించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులని చేర్పించి



సర్కార్బడులను బలోపేతం చేయాలని కోరేమన్నారు. నీటినికాచి, చల్లార్చి, వడబోసితాగాలని స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేశా ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించు కోవాలన్నారు. మెరుగైన సమాజం కోసం గ్రామాలలోమైక్ ద్వారా, కరపత్రాలు పంపిణి చేసి ప్రచారం చేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలోపాదూరి రమణా రెడ్డి, పారెపల్లి సత్యనారాయణ రావు, బక్కా శ్రీనివాస చారి, మోర్తాల శ్రీనివాస్ రెడ్డి రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ గణేష్,భైరం శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం

భూ సమస్యల సమస్యలపై రెవెన్యూ సదస్సులు



**నాంపల్లి, జూన్,03(ప్రజా జ్యోతి):**గ్రామాల్లో ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు )- 2025 తీసుకొచ్చిందని నాంపల్లి మండల తహశీల్దార్ గూగులోత్ దేవ సింగ్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులు రెండు విభాగాలుగా ఒకటి తహశీల్దార్ ఆధ్వర్యంలో రెండవది డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో 28 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నట్లు తెలిపారు. ధరణిలో ఉన్న లోపాలను సరిదిద్దుకోవడానికి ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. రైతులు తమ సమస్యలను ఆఫ్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ వ్యవస్థలో మరో ముందడుగు..రెవెన్యూ సదస్సులు

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ,జూన్ 03, ( ప్రజాజ్యోతి ):** రెవిన్యూ వ్యవస్థలో మరో ముందడుగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెవిన్యూ సదస్సులు అని జిల్లా స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. మంగళవారం మిర్యాల గూడ మండలం తుంగపాడు, తక్కెళ్లపాడు గ్రామపంచాయతీల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వంనూతనం గా ప్రవేశ పెట్టినభూభారతి, భూమి హక్కుల చట్టం గురించి వివరించారు. భూమి, ఆస్తి మార్పిడి, నిషేధిత జాబితా నుండి భూములు తొలగింపు, సాదాబైనామా తదితర సమస్యలు రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సదస్సులో పాల్గొన్న రైతులనుకోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ టి. రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఎం.వాసవి, జూనియర్ అసిస్టెంట్, కె.అనిత తదితరులున్నారు.

## విద్యార్థుల నమోదు పెంపుకు ప్రచార జాత

**నడిగూడెం, జూన్ 3, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు గాను మంగళవారం నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ప్రచార జాత నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య పరిచారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రైవేటు మోజులో పడి అధిక ఫీజులు చెల్లిస్తూ అప్పుల పాలు కావద్దు అని అన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. పాఠశాలల్లో అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నట్లు




తెలిపారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో అందుతుందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఎల్కేజీ యూకేజీ క్లాస్ లను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, పాండురంగ చారి, మండల అధ్యక్షుడు బాబు, శ్రీనివాసరావు, సైదిరెడ్డి, శ్రీను, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలనుపరిష్కరించేందుకే భూభారతి చట్టం

తాశీల్దార్ కమలాకర్




**పాలక వీడు ,జూన్ 3 ( ప్రజా జ్యోతి):** భూ సమస్యలను పరిష్కరించేందు కే ప్రభుత్వం భూభారతి చట్టం అమల్లోకి తెచ్చిందని పాలక వీడు తాశీల్దార్ కమలాకర్ అన్నారు. మంగళవారం పాలక వీడు మండల పరిధిలోని మహంకాళి గూడెం గ్రామంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు తమ సమస్యలను అర్జీల రూపంలో సదస్సుల్లో అధికారులకు అందించాలన్నారు. అర్జీలు పెట్టుకున్న రైతుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. పాలక వీడు మండలం లో జూన్ 20 వరకు గ్రామ గ్రామాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ, సీనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సిబ్బంది, పంచాయితీ సెక్రెటరీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారానికే భూభారతి సదస్సులు

**వలిగొండ జూన్ 03(ప్రజ ాజ్యోతి న్యూస్)** రైతుల భుసమస్యల పరిష్కరిం చడానికె గ్రామాలలో భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వర్కట్ పల్లి, ఎం తుర్కపెల్లిలో భూభారతి సదస్సులు నిర్వహించారు. వర్కట్ పల్లి సదస్సులో



ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు చాలాకాలంగా పెండింగ్లో ఉన్న భూసమస్యలకు నేటి నుండి 20 వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ సదస్సులో దరకాస్తు చేసుకోవాలని, అనంతరం అధికారులు విచారణ చేపట్టి వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని, ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటి రోజు రైతులనుండి ఎం తుర్కపెల్లిలో 13 దారకాస్తులు, వర్కట్పెల్లిలో 5 దారకాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ, డిప్యూటీ తహశీల్దార్ రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నాగేష్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి 8 మంది అరెస్ట్, మరో ఘటనలో ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**మిర్యాలగూడ, జూన్ 03,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని గుబ్బీ కాలనీ(రాజీవ్ నగర్) లో సోమవారం రాత్రి కొంతమంది పేకాట ఆడుచున్నారనే సమాచారం పై దాడి చేసి 8 మందిని పట్టుబడి చేసి వారి నుండి 7,600 రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్, 104 ప్లేయింగ్ కార్డులు,స్వాదీన పర్చుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. మరో సంఘటనలో మంగళవారం తడకమళ్ళ గ్రామ శివారులో ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని యజమాని నేరేడుచర్ల మండలం దాచారం గ్రామానికి చెందిన పేర్ల కార్తీక్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో రిజర్వేషన్ నిబంధనలు పాటించని నిర్వాహకులు




**హైదరాబాద్ :** తెలంగాణలోని ప్రముఖ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు విద్యార్థులకు ప్రస్తుత ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ః క్యాటగిరీ (మేనేజ్‌మెంట్ కోటా) మరియు అ క్యాటగిరీ (ఔఖీఎ కోటా) సీట్లను కోట్లకు విక్రయిస్తున్న దారుణమైన పరిస్థితిపై బీజేపీ గిరిజన మోర్చా మరియు దళిత మోర్చా నేడు తీవ్ర స్థాయిలో ధర్నా చేపట్టారు. విద్యను వ్యాపారంగా మార్చిన ఈ ప్రైవేట్ కళాశాలలపై తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణ్ నాయక్ మరియు దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్న త విద్యామండలి ఛైర్మన్ వి. బాలకిష్టారెడ్డిని కలిసారు. రాష్ట్రంలోని పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు ూఅ/ూ విద్యార్థులకు రిజర్వేషన్లు అమలు చేయకుండా సీట్లను డబ్బుకు అమ్ముకుంటున్న తీరును వినతి పత్రం లో వెల్లడించారు. రూ.10 నుండి 15 లక్షల వరకు డబ్బులు వసూలు చేస్తూ, కనీస నిబంధనలను పాటించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కళ్యాణ్ నాయక్ డిమాండ్ చేసారు...అఃమి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,2. అనురాగ్ యూనివర్సిటీ,3. మల్లారెడ్డి యూనివర్సిటీ,4. మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల,5. అఎఖీ ఇంజనీరింగ్ కళాశాల,6. గురునానక్ ఇంజినీరింగ్ కళాశాల,7. ఓఋఖీ ఇంజినీరింగ్ కళాశాల,8. ఏస్ ఇంజనీరింగ్ కళాశాల,9. శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాల,10. వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల,11. శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల,12. గోకరాజు గంగరాజు ఇంజినీరింగ్ కళాశాల,13. గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల,14. విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల,15. బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ,16. ఎఔఖీ విజ్ఞానజ్యోతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,17. నారాయణమ్మ ఇంజినీరింగ్ కళాశాలలోసీరియస్ రిజర్వేషన్ ఉల్లంఘనలు జరుగుతున్నట్లు పక్కా సమాచారం ఉందని పేర్కొన్నారు. విద్యను వ్యాపారంగా మలచి, పేద, తక్కువ వనరులున్న ూఅ/ూ విద్యార్థులను అణగదొక్కే ఈ వ్యవస్థను తక్షణమే ఆపకపోతే, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బీజేపీ ూ, ూఅ మోర్చాలు శ్రీకారం చుడతాయని నేతలు హెచ్చరించారు.


## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అంటే కేసీఆర్ కు అంత చులకనా?

**కేటిఆర్,కేసీఆర్ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి**

**ఫిషర్మెన్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ డిమాండ్**

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అంటే కేసీఆర్ కు అంత చులకనా? మాజీ ముఖ్యమంత్రి గా,పార్టీ అధ్యక్షుడు గా కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు ఎందుకు జరపలేదని ఫిషర్మెన్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ప్రశ్నించారు.మంగళవారం గ్కన్ధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేటిఆర్,కేసీఆర్ లు తెవ్లన్గన ప్రజలను అవమానించారని బేషరతుగాకేటిఆర్,కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాన్ చేసారు.తెలంగాణ కోసం తల తాకట్టు పెట్టి, చావు నోట్లో తల పెట్టిన అన్న కేసీఆర్ ఎక్కడతెలంగాణ రాష్ట్ర ఉత్సవాలను బిఆర్ఎస్ నాయకులు అవమానించారుతెలంగాణ కోసం పుట్టిన పార్టీ ఉత్సవాలకు ఎందుకు రాలేదుతెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉంటె ఓర్వలేక కొంత మంది నాయకులు విదేశాలలో తిరుగుతున్నారుకేటిఆర్ టెక్సాస్ లో గింటన్ అనే ఊరు మరో గుంటూరు అంటుండు గుంటూరు పేరు కేటీఆర్ నోట్లో ఎందుకు వచ్చిందిటెక్సాస్ లో తెలంగాణ పరువును కేటిఆర్ బజారున పెట్టిండుతెలంగాణ లో ఏ ప్రాంతం కేటిఆర్ కు కనిపించలేదా? టెక్సాస్ లో తల దాచుకోవడానికి కేటిఆర్ విల్లా కొన్నాడుతప్పు చేస్తే ఇక్కడ దాచుకున్న వదిలి పెట్టే ప్రసక్తి లేదుఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారం సెటిల్ చేయడానికి కేటిఆర్ విదేశాలకు పోయిండు విదేశాలలో ఎన్ని చిల్లర వేశాలు వేసినా కూడా ప్రజల ఆశీర్వాదం సీఎం రేవంత్ రెడ్డికి ఉందన్నారు.


## తుమ్మలపల్లి రెవెన్యూ సదస్సులు పాల్గొన్న డిప్యూటీ ఎమ్మార్వో



**చండూరు జూన్ 3 (ప్రజా జ్యోతి):** చండూరు మండలంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమం తుమ్మలపల్లి, తిమ్మరెడ్డి గూడెం రెవిన్యూ గ్రామాలలో తహశీల్దార్ కిరణ్మయి, డిప్యూటీ తాసిల్దార్ నిర్మలా ప్రారంభించారు.ఇట్టి గ్రామసభలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారము సందర్శించి భూ సంబంధిత సమస్యలు వున్న రైతులు తమ సమస్యలు వ్రాతపూర్వకంగా తెలియచేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమము లో ఏఎంసి వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శుజావుద్దిన్, పల్లె వెంకన్న, మార్కేట్ డైరక్టర్ భూతరాజు ఆంజనేయులు, మాజి సర్పంచ్ అబ్బనబోయిన లింగయ్య, మాజి ఎంపీటీసీ ఇరిగి రాజు, ఎఫ్ ఎస్ సి ఎస్ డైరక్టర్ కట్ట బిక్షం,తుమ్మలపల్లి దేవస్థానం చైర్మన్ గునురెడ్డి రామలింగారెడ్డి, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## గేదెను ఢీకొన్న ద్విచక్ర వాహనం

**: యువకుడు మృతి**



**గరిడేపల్లి,జూన్ 3(ప్రజా జ్యోతి) :** గేదెను ఢీకొని ద్విచక్ర వాహనంపై యువకుడు మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది.ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి గరిడేపల్లి మండలం కోదండరామపురం గ్రామానికి చెందిన మచ్చ సందీప్ (31) అనే వ్యక్తి హుజూర్నగర్ వైపు నుంచి గరిడేపల్లికి మోటార్ సైకిల్ పై వస్తుండగా రాయినిగూడెం గ్రామ శివారులోని రైస్ మిల్లు సమీపంలో గేదెను ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో సందీప్ కి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## వివేకానందనగర్‌లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

**హైదరాబాద్ :** హైదరాబాద్ కూకట్‌పల్లిలోని వివేకానందనగర్‌లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు అయింది. ఏపీ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తరలిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రెండు కోట్ల రూపాయల విలువైన 840గ్రాముల కొకైన్, ఎపిడ్రిన్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఐదు మొబైల్స్, 50 వేల నగదు సీజ్ చేశారు. ఇక.. నిందితుల్లో ఒకరు తిరుపతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ఉన్నట్లు గుర్తించారు. తిరుపతి కానిస్టేబుల్ గుణశేఖర్ తోపాటు మరో ఐదుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ డ్రగ్స్ గ్యాంగ్ అరెస్ట్‌పై కీలక విషయాలు వెల్లడించారు మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి. తిరుపతిలో ప్రారంభమైన డ్రగ్స్ ముఠా దందా.. బాపట్ల.. గుంటూరు నుంచి హైదరాబాద్ మీదుగా కొనసాగుతున్నట్లు తెలిపారు.